**Press Release**
**06.09.2026**

## Chief Secretary orders immediate introduction of a joint pass for Metro Rail-RTC;

## Instructions to speed up Old City Metro corridor expansion works;

## Chief Secretary traveled in Metro Rail

Telangana State Chief Secretary Mr. Sanjay Jaju has directed officials to immediately introduce a joint pass for Metro Rail and RTC bus travel in Hyderabad. He instructed Metro and RTC officials to make the necessary arrangements to issue Monthly and Daily passes in a manner that ensures convenience for the public. Today, the Chief Secretary held a coordination meeting at the Begumpet Metro Rail Bhavan with representatives from HMRL, TGSRTC, the Electricity Department, and the Hyderabad Metro Water Works Department. HMRL MD Mr. Sarfaraz Ahmad, Additional MD Mr. B.Ajith Reddy, and Joint MD Mr. Shivendra Pratap briefed him on the various measures undertaken so far during the first and second phases of the Hyderabad Metro. The Chief Secretary inquired about the current status of road widening works for the Old City Metro corridor. Officials explained the present stage of the tender process for appointing a General Consultant. The Chief Secretary directed that the expansion works in 7.5 Km Old City corridor be expedited and that the Metro project activities commence swiftly. Officials from L&T Hyderabad Metro Rail and TGSRTC clarified that they are technically prepared to issue a joint pass for Metro and RTC passengers and have finalized arrangements for its implementation at any time. The Chief Secretary directed that the joint fare structure be finalized quickly and the pass system implemented immediately. Attendees at the meeting included Hyderabad Metro Water Works MD Mr. K. Ashok Reddy, Metro Rail Chief Electrical Engineer Mr. DVS Raju, CSTE Mr. Swapna Kumar Das, Chief Project Manager Mr. Anand Mohan, Chief Engineer Sri Bhaskar Reddy GM (Finance) Mr. Suryaprakasam, and other senior officials.

**Chief Secretary traveled on the Metro Rail**

Chief Secretary Mr. Sanjay Jaju traveled by Metro Rail today from Begumpet to Paradise, accompanied by MD Mr. Sarfaraz Ahmad and Additional MD Mr. B.Ajith Reddy. He inspected the commercial complexes and parking areas at the stations and offered suggestions for their further development. The Chief Secretary also inspected the elevated corridors being constructed by the HMDA on NH-44.

<<>>

పత్రికాప్రకటన
06.09.2026

## మెట్రో –ఆర్టీసీ ఉమ్మడి పాస్ వెంటనే ప్రవేశ పెట్టవలసిందిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశం

## పాతనగరం లో మెట్రో కారిడార్ విస్తరణ పనులు వేగం పెంచాలని సూచన

## మెట్రో రైల్ లో ప్రయాణించిన సీఎస్

హైదరాబాద్ నగరంలో మెట్రో రైల్, ఆర్టీసీ బస్సు ప్రయాణానికి ఉమ్మడి పాస్ ను వెంటనే ప్రవేశపెట్టవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. ప్రజలకు సౌలభ్యంగా ఉండేలా నెలవారీ, రోజువారీ పాస్ లను జారీ చేయడానికి ఏర్పాట్లు చేయాలసిందిగా మెట్రో, ఆర్టీసీ అధికారులకు తెలిపారు. బేగంపేట్ మెట్రో రైల్ భవన్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈ రోజు హెచ్ఎంఆర్ఎల్, టీజీఎస్ ఆర్టీసీ, విద్యుత్ శాఖ, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. హెచ్ఎంఆర్ఎల్ ఎండీ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్, అదనపు ఎండీ శ్రీ అజిత్ రెడ్డి, జాయింట్ ఎండీ శ్రీ శివేంద్ర ప్రతాప్ ఇప్పటి వరకు హైదరాబాద్ మెట్రో మొదటి, రెండవ దశల్లో చేపట్టిన వివిధ చర్యలపై వివరించారు. పాతనగరంలో 7.5 కిలోమీటర్ల మెట్రో కారిడార్ కోసం రోడ్ విస్తరణ పనుల తాజా స్థితిగతులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అడిగి తెలుసుకున్నారు. జనరల్ కన్సల్టెన్సీ నియామకానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ ప్రస్తుత స్థితిని అధికారులు వివరించారు. విస్తరణ పనులు వేగవంతం చేయాలనీ, త్వరితగతిన మెట్రో పనులు ప్రారంభం కావాలని సీఎస్ ఆదేశించారు. మెట్రో, ఆర్టీసీ ప్రయాణీకులకు ఉమ్మడి పాస్ జారీ చేయడానికి సాంకేతిక పరంగా సిద్ధంగా ఉన్నామని ఏ రోజైన అమలు చేయడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో రైల్, ఆర్టీసీ అధికారులు స్పష్టం చేసారు. ఉమ్మడి చార్జీలను త్వరితగతిన ఖరారు చేసి వెంటనే పాస్ ల విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. ఈ సమావేశంలో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ ఎండీ శ్రీ కే.అశోక్ రెడ్డి, మెట్రో రైల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ శ్రీ డీవీఎస్ రాజు, సీఎస్టీఈ శ్రీ స్వప్న కుమార్ దాస్, చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ ఆనంద్ మోహన్, చీఫ్ ఇంజనీర్ శ్రీ భాస్కర్ రెడ్డి, జీఎం(ఫైనాన్స్) శ్రీ సూర్యప్రకాశం ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### మెట్రో రైల్ లో ప్రయాణించిన సీఎస్

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు ఈ రోజు బేగంపేట్ నుండి పారడైజ్ వరకు మెట్రో రైల్ లో ప్రయాణం చేసారు. ఆయనతో పాటు ఎండీ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్, అదనపు ఎండీ శ్రీ అజిత్ రెడ్డి కూడా ప్రయాణం చేసారు. స్టేషన్లలో వాణిజ్య సముదాయాలను, పార్కింగ్ స్థలాలను అయన పరిశీలించి, వాటిని మరింత అభివృద్ధి చేయడానికి తగు సూచనలు చేసారు. ఎన్ హెచ్ –44 పై హెచ్ఎండీఏ నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ లను కూడా సీఎస్ పరిశీలించారు.

<<>>


&
HYDERABAD METRO RAIL LTD.

